# కౌశల్ 2019 పోస్టర్ ప్రజెంటేషన్ – నియమాలు

- **పోస్టర్ సైజు:** A2 size [594 mm height x 420 mm width-Full Size chart]
- పోస్టర్ తయారీ కోసం కార్డ్ బోర్డ్, చార్టు, క్లాత్ పేపర్, మొదలైన పర్యావరణహిత పదార్థాలు వాడవచ్చు.
- వినైల్ ఫ్లెక్స్, థర్మకోల్ వంటి పర్యావరణ హానికారక పదార్థాలు వాడకూడదు.
- పోస్టర్ తయారీకి ముందుగా ఇచ్చిన **6 విషయాలలో మీకు నచ్చిన ఒక టాపిక్** ను ఎంచుకోవాలి.

**థీమ్స్: 1. స్వచ్ఛ భారత్, 2. జల సంరక్షణ, 3. జీవ వైవిధ్య పరిరక్షణ, 4. వాతావరణ మార్పులు, 5. ప్రకృతి వ్యవసాయం, 6. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం.**

- A2 సైజు చార్ట్ పై వివరించాలి అనుకుంటున్న విషయానికి సంబంధించి బొమ్మలు వేసి గాని (దీని కోసం సహజ రంగులు [Natural colours], స్కెచ్ పెన్నులు, పెన్సిల్ ఉపయోగించవచ్చు★), న్యూస్ పేపర్ నుంచి కటింగ్స్, ఇతర పుస్తకాల నుంచి సేకరించిన బొమ్మలు ఉపయోగించి చిన్న చిన్న పదాలు లేదా వాక్యాలు సహాయంతో(పేరాగ్రాఫ్ లు రాయకూడదు) **సృజనాత్మకంగా (creative)** తయారు చేయాలి.
- **ఇంటర్నెట్ నుంచి** డౌన్లోడ్ చేసిన థీమ్స్ కానీ ప్రింట్ చేసిన ఫోటోలు కానీ ఉపయోగించకూడదు. అలా చేసిన **ఎడల ఆ చార్ట్ పోటీకి అనుమతించబడదు.**
- పోటీ జరిగే స్థలంలో చార్ట్ లను సన్నని ప్లాస్టిక్ రోప్ కు అమర్చేలా (రెండు పిన్నీసులు) ఏర్పాటు చేసుకుని రావాలి.
- పోటీ స్థలంలో ఎవరి చార్ట్ ను వారే జాగ్రత్త గా అమర్చుకుని ని పోటీ ముగిసేవరకు చూసుకోవాలి.
- **న్యాయనిర్ణేతలు** వచ్చినప్పుడు **2 నిమిషాల సమయం** లోపల స్పష్టంగా, పొందికగా **చార్టులో విషయాన్ని వివరించాలి.** వారు ఏవైనా ప్రశ్నలు అడిగితే సమాధానం చెప్పవలసి ఉంటుంది.
- పోటీ జరిగే స్థలానికి సమయానికి చేరుకొని అక్కడ ఉండే రిజిస్ట్రేషన్ డెస్క్ వద్ద (పైన చూపించిన మోడల్ చార్ట్ లో వలే) **చార్ట్ కు క్రింద మూలన మీకు ఇచ్చిన నంబర్ స్కెచ్ పెన్ తో వేయాలి.**
- **చార్ట్ పై ఎక్కడా కూడా మీ పేరు గాని, స్కూల్ పేరు గాని రాయకూడదు.**

